
శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మల ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించి సత్సంగ, సద్గంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 10

సంచిక : 05

నేపథ్యం:

శ్రీ ఆచార్య భరద్వాజ మాష్టారు చూపిన మార్గం

కార్తీక పౌర్ణమి

Nov 24, 2026


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం	ఈ సత్సంగం లో శ్రీ సుబ్బరామయ్య సార్ సద్గురుని సరైన రీతి ఆశ్రయించి - సేవించే విధానం శ్రీ మిలారేపా గారి చరిత్ర ముందుమాట వివరణ తో స్వామి సేవకుల ఆచరణ ఉదాహరణతో తెలుపుతున్నారు.

శరీర ఇంద్రియం ప్రాణం అర్ధ స్వజన భాంధవాన్ |

ఆత్మ ధారాధికం సర్వం సద్గురు భ్యో నివేదయేత్ ||

విషయ సూచిక

సంపాదకీయం	4
భక్తుల అనుభవాలు	13
శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు	17
సార్ సత్సంగం	28
మహాత్ముల వాక్యాలు	31


శ్రీ పిల్లి సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి





సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్


శ్రీ పిళ్లై సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరాయుడు గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

సంపాదకీయం

ఓం సాయిరాం

పూజ్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాష్టారి జీవనం

బాల్యం - అన్వేషణకు బీజం

శ్రీ భరద్వాజ గారి ఉపనయన సమయంలో అన్నగారి బిడ్డ మరణం వారిని ఒక గొప్ప అన్వేషకునిగా మార్చింది. "మృత్యువు ఏమిటి? దైవం ఉన్నాడా?" అన్న ప్రశ్నలు వారిలో తీవ్రంగా ఉదయించాయి. ఏ గ్రంథాలూ చదవకుండా స్వతంత్రంగా కొన్ని సంవత్సరాల పాటు అన్వేషణ చేసి సమాధానాలు పొందారు. ఆ తర్వాత గ్రంథాలలో అవే విషయాలు ఉండటం చూసి ఆశ్చర్యపోయారు. "**మనసును యోచనకు గురి చేస్తే, గొప్పవారికి తట్టిన ఆలోచనలు మనకూ వస్తాయి**" అని ఆయన తరచుగా అనేవారు.

విజ్ఞానం - విశ్వచైతన్యం

ఈ అన్వేషణ సాగుతుండగా, ఒంగోలు శర్మ కాలేజీలో నడుస్తున్న సమయంలో తలలో పెద్ద శబ్దమైనట్లయి, ఒక అనిర్వచనీయమైన శాంతి అనుభవమైంది. అయితే అప్పటికి మృత్యువును జయించే స్థితి ఇంకా రాలేదని వారు గ్రహించారు. తాను చదివిన ఆధునిక విజ్ఞానాన్ని భగవంతుడు ఉన్నాడని నిరూపించడానికి ఉపయోగించి 'ఏది నిజం?', 'మతం ఎందుకు?', 'విజ్ఞాన వీచికలు' వంటి గ్రంథాలను రచించారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరాయుడు గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

విశ్వాన్ని ఇంత క్రమబద్ధంగా నడిపించే దివ్యశక్తి చైతన్యవంతమైనదని చెబుతూ, అన్ని మతాల ద్వారా ఆ 'విశ్వచైతన్యాన్ని' అనుభూతి చెందవచ్చని బోధించారు. దైవానుభూతి మతాలకు అతీతమని వివిధ మత గ్రంథాలలో వేర్వేరు పేర్లతో పిలవబడే దైవభావనను ఆధునిక విజ్ఞానంతో సమన్వయపరిచి, మత సామరస్యానికి, విశ్వమానవ కుటుంబానికి ఎంతో కృషి చేశారు.

షిరిడీ దర్శనం - బ్రహ్మానుభూతి

1963లో షిరిడీ తొలి దర్శనంతో శ్రీ సాయి నుండి పూర్ణ జ్ఞానాన్ని పొంది, మృత్యువును జయించి నిత్యసత్యులయ్యారు. ఆ తర్వాత వీరు దర్శించిన మహనీయులలో ఒకరైన శ్రీ గుణవణి మహారాజ్ వీరిని చూసి, "**షిరిడీలో నీ అనుభూతి స్థిరపడటమే జరగవలసింది, అటుపైన వేరొక స్థితి లేదు**" అని ధ్రువపరిచారు. వారు అట్టి స్థితిలో మృత్యువుపై విజయాన్ని సాధించి నిత్యసత్యులయ్యారు.

మానవాళి మనుగడకు మాష్టారు సూచించిన శుభ్రమార్గం

సద్గురు - సమాశ్రయము :

ఉన్నదానితో అసంతృప్తి, లేనిదాని కోసం తపన—ఇదే నేటి మానవ జీవిత సారంగా మారింది. మనిషి తన స్వార్థంతో ప్రకృతి వనరులను గుప్పిట్లో పెట్టుకోవడం వల్ల సమాజంలో పేదరికం, అశాంతి


శ్రీ పిఠి సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరాయుడు గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

పెరుగుతున్నాయి. **నిజమైన శాంతి తనలోనే ఉందన్న అవగాహన, మహాత్ములను సేవించడం ద్వారా పొందే అనుభూతి వల్లే సమాజంలో ధార్మిక జీవనం నెలకొంటుందని మాస్టారు గారు బోధించారు.** రాముడు, కృష్ణుడు కూడా గురువులను ఆశ్రయించారని, భగవద్గీత (4:34)లో మనందరికీ ఆ కర్తవ్యాన్ని బోధించారని గుర్తుచేశారు.

మనకు మహాత్ములు (వారి ఆశ్రయము) లభించినా ఆత్మ వికాసం కలగాలంటే వారిని తగిన రీతిన సేవించి - ఆశ్రయించాలి.

సద్గురు సమాశ్రయం గురించి మాష్టారు గారు ఇలా వివరించేవారు:

1."ఆత్మజ్ఞానంలో పూర్ణుడైన సద్గురువును ఆశ్రయించి సేవించాలి.

2. ఆయన కృపకు మనం అర్హులం కావాలి.

3. మన పూర్వజన్మ సంస్కారానికి తగిన సాధన మార్గం తెలిసినవారు గురువుగా లభిస్తేనే సంపూర్ణ ఫలితం ఉంటుంది."

అటువంటి జ్ఞానులను సామాన్యులు గుర్తించలేరు కాబట్టి, శ్రీ గురుచరిత్ర పారాయణ ద్వారా ఆదేశం పొందాలని సూచించారు.

శ్రీ గురు చరిత్ర - అవధూత సాంప్రదాయ పునఃప్రతిష్ట - అనుసరణ :

1975లో శ్రీ భరద్వాజ గారు శ్రీ గుళవణి మహారాజ్ ద్వారా 'శ్రీ గురు చరిత్ర' గ్రంథాన్ని స్వీకరించి పారాయణ చేసిన తర్వాతే, సాయి స్వప్న







శ్రీ పిళ్లై సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

దర్శనమిచ్చి "గురువు లేదని బాధపడతావెందుకు, నేనున్నాను" అని అభయమిచ్చారు. 1963లో ఆత్మానుభూతి పొందిన 12 సంవత్సరాల తర్వాత, గురుచరిత్ర పారాయణ వల్లనే ఈ దర్శనం కలిగిందంటే ఆ గ్రంథ మహిమ ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చు.

నిజమైన ఆత్మజ్ఞానులు ఎలా ఉంటారో తెలియని మన కోసం ఎందరో మహాత్ములను ఆంధ్రదేశంలో గుర్తించి పరిచయం చేశారు. వారిలో నర్సీపట్నం శ్రీ పాకలపాటి గురువుగారు, తణుకు శ్రీ చివటం అమ్మ, పామర్రు శ్రీమాల పిచ్చమ్మ, గుంటూరు శ్రీ రంగన్న బాబు గారు, చీరాల అవధూత స్వామి, నెల్లూరు శ్రీ వెంకయ్య స్వామి, కాళహస్తి, కడప ప్రాంతాల అవధూతలు ముఖ్యులు.

భగవంతుని చేరడానికి అనేక మార్గాలున్నప్పటికీ, మహాత్ముల చరిత్రలను పారాయణ చేయడం ద్వారా భగవదనుభూతి పొందే సులభమైన విధానాన్ని శ్రీ భరద్వాజ మాష్టారు విస్తృతంగా అందించారు. జీవన్ముక్తుల చరిత్రల పారాయణ, సత్సంగము వల్ల లౌకిక, ఆధ్యాత్మిక శ్రేయస్సు త్వరగా కలుగుతుందని, నిత్యపారాయణే శాంతికి మార్గమని ప్రబోధించి, ఎందరో అట్టి అనుభూతి సులభంగా పొందే మార్గనుసంధానం చేసారు.

మాష్టారు రచించి పారాయణకు అందించిన దత్త సాంప్రదాయ గ్రంథాలు భక్తుల పాలిట కల్పతరువుగా నిలిచిన 'శ్రీ సాయి లీలామృతం', దత్తతత్వాన్ని సులభతరం చేసిన 'శ్రీ గురుచరిత్ర', మరియు ఎందరో







శ్రీ పిళ్లై సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

అవధూతల అద్భుత లీలలను పరిచయం చేసిన 'పాకలపాటి గురువుగారి చరిత్ర', 'శ్రీ వెంకయ్య స్వామి చరిత్ర', 'శ్రీ తాజుద్దీన్ బాబా చరిత్ర', 'టిబెట్ యోగి మిలారేపా చరిత్ర' మొదలైనవి.

అంతే కాకుండా బుద్ధుడు, క్రీస్తు చూపిన మార్గాలలో భగవదనుభూతి ఎలా పొందాలో వివరిస్తూ 'బుద్ధ ధ్యాన హృదయం', 'కొండమీద ప్రవచనం' రచించారు.

ఏ కాలంలోనైనా ఏ మతంలోనైనా మానవుడు ఆత్మ వికాసానికి కృషిచేసేలా దోహదం చేసే తత్వాన్ని దత్తాత్రేయ తత్వమని సమన్వయం అందించారు. ఆధునికయుగంలో వేదోక్తమైన దత్త సాంప్రదాయంలో ఉపాసన చేసి సిద్ధి పొందిన - తాడేపల్లి (చందవోలు) రాఘవ నారాయణ శాస్త్రి గారు, శ్రీ పూర్ణాశ్రమ స్థాపకులు అయిన శ్రీ పూర్ణానంద స్వామి ఈ సద్గురు సంప్రదాయాన్ని ఎంతగానో సమర్థించటం - అనుసరించు వారిని ప్రోత్సహించి అనుగ్రహించడం మనకు మాష్టారు అందించిన సాంప్రదాయ ఔన్నత్యాన్ని తెలుపుతాయి.

నిష్కామకర్మ - ఉపాసన :

ప్రకృతి అంతా నిష్కామకర్మ చేసి మనలను పోషిస్తోంది అని, ఒక్క మనిషి మాత్రమే తన స్వార్థం కోసం ప్రకృతిలోని జీవులను, వనరులను ఉపయోగించికొని తిరిగి మేలు చేయడనీ, నిష్కామకర్మ చేసి చిత్తశుద్ధి







శ్రీ పిళ్లి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

సాధించుకొన్నవారికే ఆధ్యాత్మిక అనుభూతి నిలబడుతుందని, అలా కాని వారు ఎంతటి మహనీయుల సన్నిధిలో ఉన్నా అజ్ఞానం నుండి విడుదల పొందరని హెచ్చరించారు.

అందుకోసం వారు రచించిన శ్రీ సాయి ప్రబోధామృతం మొ|| మహాగ్రంథాలు ఆధ్యాత్మిక లోకానికి ఒక పెన్నిధి.

వేద - విజ్ఞాన శాస్త్రం సమ్మేళనం - ఆచరణీయం :

వేదాంత సారాన్ని సామాన్యులకు అందించే 'పురుషసూక్త రహస్యం', మరియు హేతువాద, నేటి విజ్ఞాన దృష్టితో దైవాన్ని అన్వేషించే వారి కోసం 'ఏది నిజం?', 'మతం ఎందుకు?', 'విజ్ఞాన వీచికలు' వంటి అమూల్య గ్రంథాలను అందించారు.

పూజ్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ గారు అందించిన ఆధ్యాత్మిక విప్లవం మూఢనమ్మకాలను పక్కన పెట్టి, హేతుబద్ధమైన ఆలోచనతో, ఆధునిక విజ్ఞానపు వెలుగులో సత్యాన్ని అన్వేషించే మార్గదర్శకత్వం చేస్తుంది.

"**సత్యాన్వేషకుడొక్కడే వికసిస్తున్న మానవుడు**" అనే సందేశం మనకు అనుక్షణం మేలుకొలుపు.

నేటి ఆధునిక మనస్తత్వశాస్త్రం (Psychology), న్యూరోసైన్స్ (Neuroscience) వంటి శాస్త్రాలు కూడా—మహాత్ముల జీవితాలను







శ్రీ పిళ్లై సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

స్మరించడం, ధ్యానం చేయడం, నిస్వార్థ సేవ చేయడం వల్ల మానవ మెదడులో ప్రశాంతత, సానుకూల మార్పులు కలుగుతాయని బలపరుస్తున్నాయి. దశాబ్దాల క్రితమే మాస్టారు గారు చూపిన ఈ 'సద్గురు మార్గం' నేటి తరాలకు, రేపటి భవిష్యత్తుకు ఒక దిక్సూచిలా నిలిచి మానవజాతిని విశ్వశాంతి వైపు నడిపిస్తోంది. మనందరి నీ అందులో సమిధలుగా తీర్చిదిద్దమని ప్రార్థిస్తూ

- విజయేంద్ర కుమార్ గారు, గుంటూరు.

శ్రీ ఆచార్య భరద్వాజ మాష్టారు చూపిన మార్గం

- G. లక్ష్మి గారు, దమ్మపేట.

మహాత్ములను ఆశ్రయించడం ఆధ్యాత్మికకు పునాది - వివిధ మహాత్ముల చరిత్రలను చదువుకొని మన హృదయానికి ఆకట్టుకొన్న మహాత్ముల చరిత్ర బోధలు - మరల మరల చదువుతూ వారిని ఆశ్రయించుట - సేవించడం శ్రీ మాష్టారు సూచించిన ప్రధాన సూత్రం.

కష్టాలు కోరికలు తీరే మార్గం :

- దత్త జయంతి సందర్భంగా మాష్టారి ప్రవచనం నుండి

ఏ సమస్య - కోరిక కైనా ఒకటే పరిష్కారం.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరాయుడు గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

- మొదట శ్రీ సాయి నాధుని (మహాత్ముల) సన్నిధిలో ఒక 5 నిమిషాలు వారు ప్రత్యక్షంగా ఉన్నారు అనే భావన - శ్రద్ధతో వారి వద్ద కూర్చొని వారికీ నివేదన చేసుకోవటం - చెప్పుకోవటం. (ప్రతేకంగా వారి ముందు కూర్చుని ఈ భావం తో విన్నవించుకోవటం చాలా ప్రధానంగా చెప్పారు.)

- బాబా ఈ సమస్య / కోరిక తీరేవరకు ఈ ఇష్టమైన పదార్ధం / కూర తినటం మనివేస్తాము, రొజూ కొంత సమయం (ఎంత - ఐదు నిమిషాల, పదినిమిషాలా అని అడగద్దు. మీ మనస్సు ఉరట చెందే వరకు వరకు) పారాయణ (సాయి లీలామృతం / గురుచరిత్ర) చేస్తాము - అని చెప్పుకొని పాటించటం.

- సాయి లీలామృతం / గురుచరిత్ర ఒక పుస్తకం కొని కష్టాలలో ఉన్నవారికి ఇవ్వటం (అమ్మగారు కుడా చాలామందికి ఇది సూచించారు).

మహాత్ములను ఆశ్రయించి - సేవించే విధానం

- నిరంతర స్మరణ - ప్రతి చిన్న విషయానికి గురువు పై ఆధారపడటం

- కాలము - మనస్సు సమర్పించటం : రోజూ ఒక నిర్ణీత కాలం సమర్పించటం నియమంగా







శ్రీ పిఠి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరామయ్య గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

- చరిత్ర పారాయణం, నామస్మరణ, పూజ, లీలా చింతన, సత్సంగం, ధ్యానం

- పై అన్నిటినీ ఏ రీతిగా చేసుకోవాలి - అవి సార్థకంగా జరగడానికి తీసుకోవడానికి జాగ్రత్తలు ఏమిటి అనే విషయాలు శ్రీ మాష్టారి రచన లన్నింటిలో అడుగు - అడుగునా చూడవచ్చు.

దత్త అవతారాలు (మహాత్ముల) అనుగ్రహం పొందుటకు మార్గాలు

- వారి చరిత్ర పారాయణ సాటి లేని సాధన - వారి ప్రత్యక్ష సన్నిధితో సమానం. (కలియుగ ప్రభావం కొద్ది ఎక్కడికి పడితే అక్కడికి పరుగులు మాని) సద్గురు అనుగ్రహం లభించుటకు (మాత్రమే అనే సంకల్పంతో) గురుచరిత్ర పారాయణ.

- ఈ దత్త అవతరాలు అందరూ వేరు కాదు అనేది లోతుగా గుర్తుంచుకోవటం. వారి చరిత్రలు అన్ని ఒకే దత్త చరిత్రలో వివిధ అధ్యాయాలు అనే ఎరుకతో అందరి మహాత్ముల చరిత్రలు - మరల - మరల చదువుకోవటం.

- వారిని పూజించడం - స్మరించడం- వారి బోధలు మననం చేయడం - ఆ రీతి ఆచరించే ప్రయత్నం (ఆ విధంగా నడుచుకోవడం).







శ్రీ పిళ్లై సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

- తినేటప్పుడు అన్ని జీవుల రూపంలో ఉన్న సాయి హృదయ పూర్వక నివేదనతో బయట పెట్టడం.

ఈ రీతి నిత్య స్మరణ లో ఓడిదుడుకులు - వచ్చినప్పుడు - చలించక - పై రితి సద్గురుని ఆశ్రయించటం.

సామూహిక సాధన :

- ఆరతులు అందరూ కలిసి చేసుకోవడం.
- నిరాడంబరంగా ఇరుగుపొరుగు వారితో కలిసి సత్సంగం చేసుకోవడం.
- అందరూ కలిసి దత్త - మహాత్ముల క్షేత్ర సందర్శనం - అచ్చట పారాయణం - ప్రదక్షిణలు - ప్రార్ధన తో వారి సన్నిధి అనుభవించడం.

భక్తుల అనుభవాలు

ఓం సాయిరాం

రాధేశ్వరి గారు తమకు జరిగిన దివ్య అనుభవాలను వెబ్ బ్లాగ్ (web blog) లో పొందుపరిచారు. యాదృచ్ఛికంగా శ్రీ అఖండానండ సరస్వతి స్వామి గూర్చి చూస్తుండగా మా ముందుకు వచ్చాయి. అందువలన ఇక్కడ


శ్రీ పిళ్లై సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ప్రస్తావిస్తున్నాము. Ref: https://radheshwari.blogspot.com/2012/10/swami-akhandananda-saraswati-maharajji.html

కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో పుట్టిన నాకు, ధైవ ప్రేమ పట్ల ఎల్లప్పుడూ ఆధ్యాత్మిక మొగ్గు ఉండేది. ఈ ప్రేమతోనే నేను ఒక గురువు కోసం, ఒక పరిపూర్ణ ఆచార్యుడి కోసం అన్వేషణ ప్రారంభించాను. నేను సొంతంగా నిలదొక్కుకున్న వెంటనే, లాస్ ఏంజిల్స్ కాలేజ్ ఆఫ్ మెడికల్ అండ్ డెంటల్ అసిస్టెంట్స్ నుండి పట్టభద్రురాలై, రెండు సంవత్సరాలు పనిచేసి, అమెరికాను విడిచిపెట్టి, యూరప్‌కు వెళ్లి, మధ్యధరా సముద్రంలోని ఫోరెమెంటెరా అనే ఒక చిన్న, ప్రశాంతమైన స్పానిష్ ద్వీపంలో ఒక సంవత్సరం పాటు నివసించడానికి సరిపడా డబ్బు ఆదా చేశాను. అక్కడ సముద్రం పక్కన ఉన్న ఒక చిన్న రైతు గుడిసెలో ధ్యానం చేయడమే నా ముఖ్య ఉద్దేశ్యం. ఆ సంవత్సరమే నేను నా సొంత సాధువును, గురువును కనుగొనాలని, ఆత్మజ్ఞానం పొందిన ఆత్మను కనుగొనాలని గ్రహించాను! అలా, అక్కడి నుండి 1969 అక్టోబర్‌లో ల్యాండ్‌రోవర్‌లో భారతదేశానికి నా ప్రయాణం మొదలైంది. ఇక్కడే నేను భారతదేశంలోని సాధువులను కలుసుకుంటూ, వారిని ప్రేమించడం ద్వారా నేర్చుకుంటూ జీవించాను. మరియు ఇది నా కథ. ఓం! *







శ్రీ పిళ్లై సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

స్ఫూర్తి భారతదేశంలోని సూఫీ యోగులు, భక్తులు మరియు యోగులు: శ్రీ అఖండానంద సరస్వతి స్వామి వారితో అనుభవాలు:

దయగల స్వామీజీ ఎక్కడ కూర్చున్నా, రాధాదాసి, అసిం కృష్ణదాస్ మరియు నన్ను తన సన్నిధిలోకి ఎల్లప్పుడూ సాదరంగా ఆహ్వానించేవారు. బృందావనంలో ఆ రోజుల్లోనే, శ్రీ శ్రీ ఆనందమయి మాజీ నుండి, తన భక్తులందరితో కలిసి ఆమె కంఖల్ ఆశ్రమానికి వచ్చి శ్రీమద్ భాగవత సప్తాహ ప్రవచనాన్ని ఇవ్వమని ఆయనకు ఆహ్వానం అందింది. కాబట్టి, అలా వెళ్ళడానికి ఆహ్వానించబడిన వారిలో నేను కూడా ఒకరిని అయినందుకు సహజంగానే చాలా సంతోషించాను. స్వామీజీ తన వంటవాడితో, మరియు తనకు ప్రియమైన ఇతరులతో కలిసి తన సొంత వాహనంలో ప్రయాణించారు. నేను ఆయన భక్తులతో కలిసి ఒక చిన్న పర్యాటక బస్సులో హరిద్వార్‌కు వచ్చాను. మధ్యాహ్నానికి మేమందరం అక్కడికి చేరుకుని, కంఖల్ ఆశ్రమంలోని గదులలో సర్దుకున్నాము. ఒక్కో గదిలో రెండు లేదా మూడు మంచాలు ఉన్నాయి. నేను ఆ సౌమ్యురాలైన మహిళలతో సంతోషంగా విశ్రాంతి తీసుకుంటుండగా, ఎవరో తలుపు వద్దకు వచ్చి, ఇక్కడి భోజనశాలలో విదేశీయులకు తినడానికి అనుమతి లేదని, నా భోజనాన్ని నేనే ఏర్పాటు చేసుకోవాలని ఆశ్రమం నుండి ఒక సందేశం ఇచ్చారు! నా ఆశ్చర్యానికి, మా గదిలోని మహిళలు చాలా కలత చెందారు! నన్ను కూడా ఎందుకు అనుమతించలేదని వారు ఆశ్చర్యపోయారు! కానీ,


శ్రీ పిళ్లై సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఊహించని సంఘటనలు జరిగినప్పుడే దేవుని సంకల్పం ఏమిటో నిజంగా గమనించి తెలుసుకోవాలని నేను భారతదేశంలో అప్పటికే నేర్చుకున్నాను ! నిజానికి, మన సొంత ప్రణాళికలు విఫలమైనప్పుడే అత్యంత అద్భుతమైన విషయాలు జరుగుతాయి! ఏదేమైనా, ఒక ఆధ్యాత్మిక గురువును, ఒక నిజమైన యోగిని, ఒక నిజమైన సాధువును వెతుక్కుంటూ భారతదేశానికి వచ్చినప్పటి నుండి , ఆహారం, బట్టలు, లేదా వసతి వంటి ఇతర విషయాలు అంతగా ముఖ్యమైనవిగా అనిపించలేదు. నేను ఎల్లప్పుడూ సాధువుల సాంగత్యం మరియు మార్గదర్శకత్వం గురించే ఆలోచించేదానిని! 1970లో నా ప్రయాణ భత్యం ముగిసినప్పుడు , ఇక్కడ ఎక్కడైనా ఉద్యోగం సంపాదించాల్సి వచ్చినా సరే, సాధువుల సాంగత్యంలో ఉండటానికి భారతదేశంలోనే ఉండిపోవాలని నేను నిర్ణయించుకున్నాను. విచిత్రమేమిటంటే , ఆ సమయంలో సాధువులు మరియు భక్తుల సాంగత్యంలో ఉండటం వల్ల నాకు డబ్బు అవసరం ఉన్నట్లు ఎప్పుడూ అనిపించలేదు!! ఏదైనా వెళ్లాలని లేదా చేయాలని కోరిక కలిగినప్పుడు డబ్బు కూడా దానంతట అదే వచ్చేది!! వెళ్ళడానికి ఉన్న సమయం కంటే, చేయడానికి ఉన్న అందమైన ప్రదేశాలు మరియు 'సాధనలు' ఎల్లప్పుడూ ఎక్కువగానే ఉంటాయి. దేవుడు నిజంగా అద్భుతమైనవాడు మరియు తనపై పూర్తి నమ్మకం ఉంచిన వారిని నిజాయితీగా చూసుకుంటాడు! కానీ అది ఒక బిడ్డలా పూర్తి విశ్వాసంతో ఉండాలి, దేవుణ్ణి పరీక్షిస్తున్నట్టుగా కాదు!!







శ్రీ పిళ్లి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరామయ్య గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

పది నిమిషాల్లోనే తలుపు మరోసారి తట్టారు, అక్కడ స్వామి అఖండానందజీ నుండి ఒక సందేశంతో ఇంకొక బాలుడు ఉన్నాడు, ఆయన నన్ను తనతో పాటు భోజనాలు చేయమని ఆహ్వానించారు !! దేవుడి నుండి మరింత స్వచ్ఛమైన ఆనందం!! కాబట్టి సప్తాహం లోని మిగిలిన పగలూ రాత్రీ రోజులన్నీ నేను ఆశ్రమంలోని ఆయన ప్రత్యేక కుటీరంలో స్వామిజీని సందర్శించి కూర్చునేదానిని, ఆయన భోజనం చేశాక, నేను స్వామి విమలానందజీ మరియు స్వామి ప్రభోధానందజీలతో కలిసి భోజనం చేసేదానిని.

ఓం గురుభ్యోనమః

శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు

27-8-05న శ్రీమతి లక్ష్మక్కకి: మాష్టారి అడుగు జాడలలో నడిచేందుకు తీవ్ర ప్రయత్నం చేయాలి

గొలగమూడి,

27-8-05

పూజ్య గురు బంధువులైన లక్ష్మక్క గారికి చి||సాయికి శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా కలుగవలెనని ప్రార్థిస్తూ పె.సు. వ్రాయడం. **శ్రీ స్వామివారి అడుగుజాడలలో గానీ శ్రీ మాస్టారి అడుగుజాడలలో కానీ శ్రీ సాయీశుని మార్గములో మనం సంపూర్ణంగా నడవలేకపోయినా ఫరవాలేదు.**







శ్రీ పిళ్లి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

నడిచేందుకు తీవ్ర ప్రయత్నమైనను చేయాలి. తీవ్ర ప్రయత్నం కూడా చేయలేకున్నామంటే ఆ మహనీయులు ఆంగీకరిచరు. వారేమి మనలను మితిమీరిన కష్టం చేయమనడం లేదు. మనస్సంతా వారి కర్పించమనడమూ లేదు. **ప్రతి నిత్యము కొంతకాలం వదలకుండా నామం చేయమనుచున్నారు. అన్నం బయట పెట్టేటప్పుడు మన కృతజ్ఞతా భావం ఎంత తీవ్రంగా హృదయ స్పందనతో ఉంటుందో చూచుకోమన్నారు**. ఈ విషయంలో 2సం|| క్రిందటి నా భావనకు నేడు నా భావనకు చాలా భేధముంది. నేను శారీరక బలములో చాలా బలహీనుడనయ్యాను. కానీ నా భావనలో చాలా మార్పు వచ్చింది. **మంచినీళ్ళు త్రాగుతుంటే పంచభూతాత్మ స్వరూపాయ నమః అనే మాట రోజులో ఎన్నిమార్లు త్రాగితే అన్ని మార్లు గుర్తు రావడం ఎంత విచిత్రమో గదా!**

మందిరం వాళ్ళు పూజ చేయవద్దు అంటే ఇంతకు ముందు వాదనకు దిగేవాణ్ని. కానీ నేడు అంతయూ మన మేలునకే. **శ్రీ స్వామి సర్వ సమర్థులు గనుక ఇది నా మంచికే అనే భావన చెదరకుండా ఉంది.** ఇది నాకే విచిత్రంగా ఉంది. ఇది ప్రతి ఒక్కరికీ వర్తిస్తుంది. సప్త సముద్రాల అవతల ఉన్నా నిన్ను కాపాడుతానని సాయికి వారి గురువు చెప్పినా సాయికి కష్టాలు తప్పాయా. కుస్తీలో ఓడిపోయి ఊరి వెలుపల ఉన్నాడు. అందరూ తెచ్చుకునే నీటి తొట్టిలో తన డబ్బాను ముంచ నివ్వలేదు. అంతటి మహానీయునే చంపాలని కర్ర ఎత్తాడు. వెలుగులోకి రాని ఇంకెన్ని బాధలు పడ్డాడో. మాష్టారి గారికి ఆ పూటకు బియ్యం లేవు. ఇంటి బాడుగ







శ్రీ పిళ్లి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరామయ్య గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

కట్టగలడా. భార్య వైద్యానికెట్లా? వచ్చే అతిథులనేమి చేయాలి. కులభ్రష్టుడని వెలివేయడం, తన సొమ్ము తిన్నవారే తనపై దుమ్మెత్తి పోయడం. వారికే తప్పనివి మనకు తప్పవు గదా? **అంతయూ మన మంచికే.**

పె.సుబ్బరామయ్య.

*********** సద్గురు దేవా శరణం శరణం *********

సత్యనారాయణ గారికి: ఆధ్యాత్మిక అనుభవం ఎలా పొందాలో అని అడిగిన ప్రశ్నకి సమాధానం

గొలగమూడి

డియర్ సత్యనారాయణ గారు,

మీ ప్రశ్నలాంటి ప్రశ్న నాకు కలగలేదు. అలాంటి కోరికే కలుగలేదు. అమాయకులు నేను బాగా తెలిసినవాడిననుకొంటారు. ఒక్క శ్రీ సాయి, శ్రీ స్వామి, శ్రీ మాష్టారి లాంటి వారే తెలిసినవారు. తక్కిన వారంతా అంటే తక్కిన మహనీయులని తలచకు. శ్రీ రామకృష్ణ పరమహంస, శ్రీ రమణ మహర్షి గారు, శ్రీ స్వామి సమర్థ లాంటి వారు కాదు. నాలాంటి తోక ఆడించే వారు చాలామంది ఉన్నారు. వాళ్లందరమూ అజ్ఞానులమే. నీ ప్రశ్నలకు చెప్పాలంటే ముందు **సాయిని** నేను **అంతటా ఉన్నాడనే**ది అనుభవించి ఉండాలి, ఈ **అనుభవం (1) మానసికంగానూ (2)**







శ్రీ పిల్లి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

శారీరకంగానూ ఉంటుంది అని నేను విన్న దాన్ని బట్టి, చదివిన దాన్ని బట్టి తెలుసుకున్నాను. అసలు మానసికంగా కూడా నేను అనుభవించలేదు కదా! ఇక శారీరకంగా ఏమి అనుభవిస్తాను? నాకు తెలిసినంతవరకు **మీరు థియరీ తెలుసుకోవాలి. థియరీ తెలియాలంటే శ్రీ మాష్టారుగారి రచనలన్నీ క్షుణ్ణంగా ఎక్కడ అడిగినా చెప్పగలిగివుండాలి**. ఒకరడిగితేకాదు. నీ ఆత్మ ప్రశ్నించినపుడు నీకు నీవే సమాధానం చెప్పుకోగలగాలి. **అంటే అంత క్షుణ్ణంగా ఆ రచనలన్నీ వంట పట్టించుకోవాలి.**

(1) ఏది నిజం (2) మతం ఎందుకు (3) పూజ (4) విజ్ఞాన వీచికలు (5) మహనీయుల చరిత్రలు (6) ధ్యానయోగ సర్వస్వము (7) బుద్ధ ధ్యాన హృదయం (8) నాకు తెలిసిన మాష్టారు (9) గురు చరిత్ర

వీటి ద్వారా theory తెలుస్తుంది.

ప్రాక్టికల్ కు వస్తే అది పెద్ద విషయం. **థియరీలో నేర్చుకున్న దాన్ని ప్రాక్టికల్ గా అనుభవించాలి. నాకు వెంటనే రిజల్ట్ రాలేదు అంటే రాదు**. శ్రీ రామకృష్ణ పరమహంస గారికి 12 సంవత్సరముల కాలం పట్టింది. అంతటికీ కలిపి.

పై వన్నీ చేయగా ఏమిటంటే జరిగేది : మనసును నిగ్రహించేందుకు సర్వసాధనలూ అని తెలియడం "ఆశపోతే అంతా పోతుండ్లాయ్యా" అంటారు శ్రీ వెంకయ్య స్వామి. ఇష్ట అయిష్టములు నిగ్రహింపబడి మనసు నిగ్రహించబడడమే జరగవలసింది.







శ్రీ పిళ్లే సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరామయ్య గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

పె.

సుబ్బరామయ్య

********** సద్గురు దేవా శరణం శరణం **********

సత్యనారాయణ గారికి ఆధ్యాత్మిక అనుభవం పొందటానికి ప్రయత్నం చేస్తున్నారా లేదా అని చురక వేసిన వైనం

గొలగమూడి

Hello సత్యనారాయణ గారు!

ఏమైనా చదవటం మొదలు పెట్టావా ? లేక వీళ్లకు తెలియదు, ఏదో కోతలని మానేశావా? **మన sincerity హృదయపూర్వకమైనదని లెటర్ ద్వారా కాదు నీ ఆచరణ ద్వారా ఋజువు చేసుకో. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ఆ సత్యం తెలుసుకోవాలని ఉందన్నావుగా మరి**. ముందు జాగ్రత్తగా ఏది నిజం, మతం ఎందుకు, విజ్ఞాన వీచికలు, సాయిలీలామృతం, గురుచరిత్ర, శ్రీ స్వామివారి **చరిత్రలు దీక్షగా అర్ధ ఆకలితోనే పారాయణ చేయాలి. దీక్షా కాలంలో ఎవ్వరితోనూ తగాదాలు, జోకులు, సినిమాలు, అమ్మాయిల కబుర్లు పనికి రావు. ఎప్పుడూ అర్ధ కడుపు నిండగానే లేయాలి. నీవు ఆధ్యాత్మిక విద్య కోరుతున్నావు. కనుక విద్యార్థికి చెప్పబడ్డ నియమాలు పాటించాలి.**

(1) మితాహారం (2) జీర్ణ వస్త్రం (3) కాక దృష్టి (4) బక ధ్యానం


శ్రీ పిళ్లై సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరాయుడు గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఈ నియమాలు పాటించకుండా నీకు పుస్తకంలో చెప్పబడ్డ సత్యం హృదయగతం కాదు. దిల్ కే బాత్ కావాలి. దిమాక్ కే బాత్ కాదు. నిత్యం నియమం తప్పకుండా పెట్టుకున్న కాలాని కంటే ముందే (ఐదు నిమిషాలు) వచ్చి ప్రశాంత చిత్తముతో మాష్టారి పటం ముందు కూర్చోవాలి. వారు తప్పక సందేహనివృత్తి చేసి శ్రుభ్రమార్గాన నడుపుతారనే విశ్వాసముండాలి. విశ్వాసం లేకుండా సంశయ హృదయుడవై కూర్చున్నా ప్రయోజనం లేదు.

ఏకలవ్యుడు కేవలం విశ్వాసం వలననే అర్జుణుడిని మించిన విలుకాడయ్యాడు. తన ఎదుట ఉన్నది మట్టి బొమ్మ అని ఎప్పుడూ కలలో కూడా పొరపాటున గూడ అనుకోలేదు. అందుకే శబ్దవేది బాణ ప్రయోగం మంత్రపూర్వకంగా నేర్చుకున్నాడు.

నీకూ అలాంటి విశ్వాసముంటే శ్రీ మాష్టారి పటమే, ఆయన అంతటా ఎలా ఉన్నాడో అనుభవపూర్వకంగా బోధిస్తారు.

నీవు విద్యార్థి ధర్మాలు, నియమాలు పాటించకుండా, నిష్ట, సబూరీలు సమర్పించకుండా అంత గొప్ప సత్యం నీకు ప్రాక్టికల్ గా అనుభవం కావాలంటే (ఎలా ?). ఇది తొలి పాఠం. ఈ తొలి పాఠానికే ఎంత త్యాగముండాలో చూడు. నిష్ఠ కుదరాలంటే సబూరి ఉండాలి. సబూరి అంటే ఓర్పు. ఏమిటి ఓర్చుకునేది. నీవు సమర్పించే కాలంలో నీ సొంత పనులు నష్టమౌతాయి. ఈ నష్టాన్ని ఓర్చుకోవాలి. ఇలా భల్లూకపు పట్టుదలతో బ్రహ్మచర్యం కాదు, అష్టవిధ బ్రహ్మచర్యంతో, కఠోర నియమపాలనతో, కాకదృష్టితో సాగిచూడు. అంతటా ఆయన ఎలా ఉన్నారో తెలుపుతారు శ్రీ మాష్టారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

పె. సుబ్బరామయ్య

********** సద్గురు దేవా శరణం శరణం **********

లక్ష్మి గారి కి : సత్సంగం నిర్వహించే విధం, గర్వం లేకుండడమంటే

గొలగమూడి

పూజ్యులైన లక్ష్మిగారికి పె. సుబ్బరామయ్య నమస్కారములు. మీరు పెద్ద పెద్ద మాటలతో నన్ను సంభోదించడం మానమని ప్రార్ధిస్తున్నాను. సాయి స్వరూపులని ఒంగోలు వారు శ్రీ బషీర్ బాబాగారిని సంభోదించారు. ఆ రోజే శ్రీ బషీర్ బాబా గారి ఎదుట వారిని మనం అట్లా సంభోదించడం తప్పని శ్రీ మాష్టారు గారు చెప్పారు. ఇక 3 గం||లకు పైగా సత్సంగం వలే కాలక్షేపం జరిగింది. శ్రీ బషీర్ బాబా గారు కుర్చీలో కూర్చునుంటే మాష్టారు గారు నేలపై పరచిన చిరిగిపోయిన టార్పాలిన్ పై ఆశీనులై తన వాదన సాగించారు. ఆ వాదన విన్న విజ్ఞులకు, గట్టి సాధకులకు వీనులవిందైన పండుగైంది. బషీర్ బాబా వెళ్ళేటప్పుడు శ్రీ మాష్టారు కనీసం నమస్కారము కూడా చేయలేదు. అక్కడున్న శ్రోతలలో వారిని కూడా ఒక శ్రోతగా మాత్రమే భావించారు. ఆ సభలో మీరున్నారా? ఉంటే గుర్తు తెచ్చుకోండి. లేకుంటే కావాలంటే మరొక లెటరు వ్రాస్తాను.

మీ లెటరులో గురుభక్తి కలిగి ఉండాలని, శిష్య ధర్మాలను వివరించమని అడిగారని తలంచుచున్నాను. గురువు ఎడల భక్తి కలిగి ఉండడము







శ్రీ పిళ్లే సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

గురుభక్తి. గురువు అంటే పిల్లల చేత సిగరెట్లు తెప్పించుకొని వారిముందే సిగరెట్లు తాగేవారు గురువులని భావించడం పొరపాటు. ఇలాంటివే మరెన్నో చేస్తున్నారు ఈనాటి జీతాల గురువులు. అయితే శ్రీ మాష్టారు కూడా మా చేత సిగరెట్లు తెప్పించుకొని మా ముందే తాగేవారు కదా ! శ్రీ మాష్టారు ఆచరించి చూపిన దానిలో కోటివంతు కాదు కదా ఇంకా తక్కువ భాగమైనా ఆచరించని వారిని గురువులని తలచకూడదు. **గురువంటే విశ్వచైతన్యమే తానన్న అనుభవజ్ఞానం గల్గిన మహనీయుడు. మన శరీరం పై ఎక్కడ చీమ పారాడినా మనకు తెలుస్తుంది. అట్లాగే ఈ విశ్వంలో ఎక్కడేమి జరుగుతున్నా వారికి తెలుస్తుంది. అట్లాగే జరిగి పోయినది, ఇక జరగబోయేది తెలుస్తుంది. మన శరీరం మీది చీమను మనం వదిలించుకోవాలంటే చేతులతో అనేక ప్రయత్నాలు చేయాలి. విశ్వంలో ఎక్కడేమైనా వారి సంకల్పంతో చేయగలవారే నిజమైన గురువు. గురువులు అజ్ఞానం పోగొడతారట. ఎవరికి పోగొడతారు? నాలాగ తిని నిద్రపోయేవాళ్ళాకా? తగిన విధంగా కృషిచేసి వారి కృపను పొందిన వారికి అజ్ఞానం పోగొడుతారు. అంతేగానీ అందరికీ కాదు.**

రెండవ పదం - భక్తి. భక్తి అంటే ఏమిటో భగవద్గీతలో ఒక అధ్యాయమంతా అదే పేరుతో చెప్పబడింది. "అద్వేష్టా సర్వభూతానీ" - నేటి కలికాల వేషాలే గాక ఈ గుణాలు కూడా అలవర్చుకోవాలట. శ్రీ స్వామి వారు, శ్రీ సాయి, శ్రీ మాష్టారు ఈ వేషాలు వేసుకోలేదు. సంపూర్ణమైన భక్తి యోగం అంతా వారి ఆచరణలో తొంగి చూచింది. మనం ఆ భక్తి యోగాన్ని ఆచరిస్తేనే ఆ పదమునకు కొంతైనా న్యాయం చేకూర్చగలుగుతాము. ఈ ఆచరణలో నీవు







శ్రీ పిళ్లే సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

బికారివి కావద్దు. నీ భావన ముఖ్యం అన్నారు శ్రీ మాష్టారు. గనుక ఎవ్వరూ భయపడనక్కరలేదు.

నిజమైన గురుతత్వమంటే భగవంతుడేనన్నమాట. ఈ భగవంతుని గూర్చి నిరంతర చింతన చేస్తూ మనసులోనికి చెత్తను చేరనీయకుండా జాగ్రత్త వహిస్తే ఆ విశ్వగురుడు మన మనసులో ఇంతకు మునుపే పేరుకొని యున్న చెత్తను తగల పెట్టేస్తారు. నిరంతరం పరుగులు పెట్టి ఎక్కడ ఎక్కడ ఉండే చెత్తను పోగేసుకొని తనకు చుట్టుకోకుండా మనసు పరి శుభ్రంగా ఉమ్ముకోనేందుకు అనంత కోటి మార్గాలలో కొన్ని నమకము, చమకము, పురుష సూక్తం, శ్రీ సుక్తము, అన్ని సుక్తాలు, పూజ, స్తోత్రములు, **పారాయణ, నామస్మరణ, ధ్యానం.** ఇవన్ని ఏమి చెబుతున్నాయి ? ఇవన్ని ఇందుగలడందులేడని సందేహము వలదు అన్న ప్రహ్లాదుని వాక్యానికి ప్రతిరూపాలు. అష్టోత్తర మైనా, శతనామాలైనా ఆ విశ్వ చైతన్యాన్ని వివరిస్తూ వర్ణిస్తూ ఉంటాయి.

నిర్గుణం, నిష్కలం, నిత్యం, నిర్వికల్పం, నిరంజనం అయిన ఆ విశ్వగురుని భావన చేస్తూ మనసును నిర్బంధించకుండా కదిలించడమే. కదలికే లేకుంటే గట్టెక్కామన్నమాటే. బోటురాయి మీద అద్దంపెట్టి చూడడమంటే ఇదేనని శ్రీ మాష్టారు చెప్పేవారు.

గనుక గురువంటే విశ్వచైతన్యమని భక్తి అంటే, భక్తియోగ ఆచరణని తెలుసుకొని క్రమంగా అభ్యాసం చేయడమే. అలాంటి అభ్యాసానికి సత్సంగం, సద్గ్రంథపఠనం ఎంతో ముఖ్యము. సత్సంగంలో మాట్లాడడం

బాబా మనకిచ్చిన పని. దాన్ని చక్కగా నిర్వర్తించి బాబా గారిని మెప్పించాలి. అప్పుడే మనం "మీరెక్కడుంటే అక్కడ సత్సంగం చేయండి, అదేనాకు లక్షలిచ్చినట్లు" అన్న శ్రీ మాష్టారి మాటను మనం ఆచరించినట్లవుతుంది. నాకు వ్రాసేపని ఇచ్చారు. మీకు చెప్పేపని ఇచ్చారు. వాటిని మనం సక్రమంగా చేయడమే మన డ్యూటీ. అదే గురు భక్తి, నాకు గర్వం వస్తుందేమో నేను ఆ పని చేయను లేబ్బా అనడం గురుభక్తి అవుతుందా? గర్వం మనలో చేరకుండా చూచుకోవాలి. అది ఎవరికి వారే చూచుకోవాలి. ఎదుటి వారు ఏమన్నా మనకు లెక్కలేదు.

మాష్టారు చాలా గర్విష్టి అన్నవారు లేకుండా పోలేదు, నా ముందే అన్నారు. అసలు గర్వమంటే ఏమిటో ఆ అన్నవారికి తెలిసి చావదాయె! మనమేమి చేస్తాం. బషీర్ బాబా గారిని కుర్చీలో కూర్చో బెట్టి తాను చాపపై కూర్చున్నారే, అదే వారి ఆచరణలోని గర్వరాహిత్యం.

ఒంగోలులో గాలి శేషగిరిరావుగారు ఉపన్యసిస్తుంటే, మాష్టారిని బలవంతం మీద కుర్చీలో కూర్చోబెడితే కాదనక కూర్చున్నారు. కానీ తనకు సుఖంగా ఉందని అందరితో పాటు నేలపై కూర్చున్నారు, ఆ తర్వాత. శ్రీ గాలి శేషగిరిరావు గారు చాలా గొప్ప వక్త. వేలమందిని మంత్ర ముగ్ధులను చేసే వాగ్దాటి. అలాంటి మహనీయుడు శ్రీ మాష్టారి పాదములకు నమస్కరించి







శ్రీ పిళ్లే సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

మేము వాచస్పతులము మీరు అనుభవైకవేద్యులు అని వారి పుట్టినరోజు పండుగ సభలో శ్రీ మాష్టారి పాదములకు నమస్కరించారు.

ఇట్లాగే అహంకారమంటే ఏమిటో, నిరహంకారమంటే ఏమిటో వారి దగ్గర నేర్చుకోవాలి. అవసరమైనప్పుడు నిర్భయంగా తగిన సమాధానం చెప్పాలి గానీ అవతలివారు అహంకారము అనుకొంటారని మాట్లాడకుండా ఉండకూడదు. ఒక అధికారితో "నేను చక్కగా నా డ్యూటీ చేస్తున్నానో లేదో నిర్ణయించే అధికారం బాబాకొక్కరికే ఉంది", అన్నమాట వారి నోటిగుండా వచ్చినప్పుడు - ఈయన చాలా గర్విష్టి అని ఆ ఆఫీసరు అనుకుంటే నష్టమేమైంది. అలా అనరనుకో (శ్రీ మాష్టారు అన్నమాట) అప్పుడు మాష్టారు ఆ ఆఫీసరుకు భయపడినట్లే మరి. “అభయం సత్వ సంసుద్ధి:” అన్న గీతావాక్యము ఆచరించినట్లు అవుతుందా? అభయం అంటే భయం లేకుండా ఉండుట గదా! గనుక గర్వం మనకు ఉందో లేదో బాబాకు తెలుసు.

సత్సంగంలో ప్రతి విషయము వివరించుకోవడం చాలా అవసరం. ఎవరైనా దానిని సవరించే స్వేచ్ఛ మనం వారికిస్తుండాలి. వారు చెప్పే సద్భావాన్ని మనం తీసుకోగలగాలి, మనం చెప్పే దానిలో సరైన భావం రాకుంటే. సత్సంగంలోని అలాంటి వారి చర్యకు మనం అభినందించాలి. అది గర్వం లేకుండడమంటే అని నా భావం, మీరేమంటారు?

దయచేసి నన్ను సాయిస్వరూపులని సంబోధించ వద్దని ప్రార్ధన.







శ్రీ పిల్లి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరామయ్య గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

మనందరిని సాయి అనుగ్రహించాలని ప్రార్ధన.

నమస్కారములతో

పె. సుబ్బరామయ్య

********** సద్గురు దేవా శరణం శరణం **********

సార్ సత్సంగం

మిలారేపా గ్రంథము ముందుమాట

ముందుగా ఒక్క మాట. సర్వశాస్త్రముల యొక్క సారం (clues) అందులో ఇమిడి ఉందన్నమాట. ఆ క్లూజుని ఎన్లార్జ్ చేస్తే అవతల వస్తున్నదన్నమాట మిలారేపా చరిత్ర అంతా. భగవంతుని సంపూర్ణంగా విశ్వసించి (అయిపోయింది మేజర్ సమస్య తీరిపోయింది అన్నమాట...ఉండే ఏడుపు అంతా అందులోనే) సంపూర్ణముగా విశ్వసించి...సంపూర్ణముగా అంటే ఏమని ఆయన మనం ఆలోచించే ఆలోచనలు తెలుసుకుంటున్నాడు. None but he omnipotent.

ఆ నోటితో మాటలు కాదు, చేతులు చేసే పనులు కాదు ఆలోచనలు కూడా తెలుసుకుంటున్నాడు అని పూర్తిగా నమ్మి ఉండాలి వాడికి. అట్లుంటే ఇక ఏమి జరగదు సార్ అది ఆ ఒక్క మాట గాని ఉంటే ఇప్పుడు జరిగే అట్రాసిటీస్ ఏమీ జరగవు. ఆయన నా ఆలోచనలు గ్రహిస్తున్నాడు అంటే ఎవడు చేస్తాడమ్మా. ఆయన ముచ్చె తీసుకొని కొడతాడు అని భయం


శ్రీ పిళ్లి సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరాయుడు గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఉండిపోతుండ్లా? అది లేకనే, చూడలేదు కానీలే ఈడ సెల్ ఫోన్ కొట్టేద్దాం అని అనుకుంటాడు. నిరంతరము గుర్తుంచుకొని (విశ్వసించడం చాలదంట...ఆ విశ్వాసం ఉంది గుర్తుపెట్టుకోవాలి) అనుక్షణము గుర్తుపెట్టుకోవాలి. నిరంతరము గుర్తు లేకుంటే తప్పు చేసేస్తాం. ఆ తప్పు చేసే సమయంలో కూడా మర్చిపోకుండా ఉండం. ఆ క్షణంలో మర్చిపోతాం. నిరంతరం గుర్తుండదు స్వామి. ఉంటే తప్పు చేయలేడు వాడు. ఆయన తెలుసుకుంటున్నాడు అంటే ఎందుకు తప్పు చేస్తాడు. ఆయన చూస్తున్నాడురో! లేడీస్ వస్తుంటే అట్టా పోయి వంటేలు పోసుకుంటాడు. వస్తుంటా చూసినామైన ఎందుకు అట్లా చేస్తాడు? అట్టనే ఇది కూడా తప్పు చేసే సమయంలో కూడా మరుపు వస్తది. ఆ మరుపు రాకుండా నిరంతరం గుర్తుంచుకోవాల! నిరంతరము గుర్తుంచుకొని మన జీవితమంతటినీ ఆయననకు సంతృప్తికరమైన రీతిని గడుపుకోవడమే సర్వమతాల సారం. ఎదుటివాడి తృప్తి, భార్యకు తృప్తి, బిడ్డకు తృప్తి కాదు ఆయనకు (భగవంతునకు) తృప్తి కలిగే విధంగా మనం నడుచుకోవలెను. భరద్వాజి మాస్టర్ ని అసలు లెక్కే పెట్టడానికి లేదు ఆయన్ని ఎందుకంటే ఆయన బై బర్తే (పుట్టినప్పటికే) ఈ ఫైవ్ సెన్సెస్ (ఐదు ఇంద్రియాలను దాటేసారు) కేర్ ఆఫ్ మైండ్ ని దాటాడు. ఫైవ్ సెన్స కెయిన్ ఆఫ్ మైండ్ లేదు ఆయనకి. లేకపోతే ఎనిమిది సంవత్సరాల బిడ్డగా ఏంది చెవు చూపించుకొని రారా అని చెప్పితే ఆపరేషన్ చేసుకొని వస్తాడా!


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరాయుడు గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అనెస్తీషియా (మత్తు ఇవ్వకుండా) లేకుండా! మన పిల్లకాయలు 20 ఏళ్ళ అయితే కూడా నాకు భయం కదా అని ఏడస్తారు. చూపించుకొని రమ్మంటే ఆడికి పోయిన తర్వాత డాక్టర్ ఆపరేట్ చేయాలి మీ నాయన తీసుకొని రమ్మంటే పడిలేదు చేసేయమన్నాడు. ఆయన 10త్ క్లాస్ పరీక్షలకి వెళ్లుతున్నాడంట అయితే అప్పుడు ఎస్ఎస్ఎల్సి (SSLC) కదా అప్పుడు 15 ఏళ్ళు ఉంటాయి పైన బెర్త్ మీద పడుకొని కింద పడ్డాడంట అంత గాఢమైన నిద్ర. వాళ్ళు కింద చీట్లు ఆట ఆడుకుంటున్నారంట! వాళ్ళందరూ తీసి పైన బెర్త్ లో పెట్టారంట. మరలా అప్పటికి లేయల అయ్యగారు! పరీక్షకు చదవరా చదవరా అని వాళ్ళ అమ్మ కొట్టుకుంటుంటే, నేను చదవతున్నా అని ధన్ అని పడిపోతున్నాడు కింద. నీ మొహం తెల్లవారింది. మొహమైనా కడుక్కోరాపో అట్ట కాదు చన్నీళ్ళు అయినా పోసుకొని రా అంటే అట్నే పాపం చన్నీళ్ళలో కూడా మునిగివచ్చినాడు అంట! మరలా ధన్ అని నిద్రపోయినాడు. పో నిద్రపో నిద్రపో నువ్వు పడిపోతావు కానీ ఎక్కడైనా దెబ్బలు తగులుతాయి ఆయన మన కింద లెక్క పెట్టుకోకూడదు. ఆయన దాటిపోయినాడు. ఎందుకో వచ్చినాడు కానీ అలివేల మంగమ్మకు బాకీ ఉండి, మనందరికీ బాకీ ఉండి ! (సశేషం)

మహాత్ముల వాక్యాలు

"సద్గురువు నాశ్రయించకుంటే ఎందుకు వచ్చినట్లు - పిడకలేరు కోవటానికా?"

- శ్రీ షిర్డీ సాయిబాబా







శ్రీ పిల్లి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

సాధన :- "ఎవరైతే ఎప్పుడూ నన్నేచూస్తూ, నా గురించే వింటూ, ఎప్పుడూ 'సాయి, సాయి' అని స్మరిస్తూ, నా యందే మనస్సు నిలుపుతారో, వారు నిశ్చయంగా దైవాన్ని చేరుతారు. వారు యిహపరాల గురించి భయపడనక్కర లేదు. నా భక్తుని యింట్లో అన్నవస్త్రాల లేమి వుండదు. నా బిడ్డలనెలా పస్తుండనిస్తాను? (కాని మీరు) తల్లికి తగిన బిడ్డలుకండి, (పుణ్యము, జ్ఞానము అనే) మీ భాండాగారాలను నింపుకోండి. నాకు అర్పించకుండా ఏమీ తినని వారికి నేను బానిసను. నావాణ్ణి ఎన్నటికీ దూరంగానివ్వను. నన్ను నమ్మినవారినెన్నడూ పతనం గానివ్వను. (నాపై నీకు విశ్వాసముంటే) సత్యాన్ని అంటిపెట్టుకో, నీ చెంతనుండి కాపాడుతాను. ఇచ్చిన మాట తప్పక నెరవేర్చు. నాపై విశ్వాసముంచి, ఓరిమితో వుండు, నీవెక్కడ వున్నా నీ వెంట నేనుంటాను.

పనిచేయి: దేవుని నామము ఉచ్చరించు; సద్గ్రంథాలు చదువు. పోటీలు, వంతులు కీచులాటలూ మానితే దేవుడు కాపాడతాడు. నీవేమి చేసినా క్షుణ్ణంగా చేయి; లేదా చేస్తానని ఒప్పుకోకు. ఎవరి సేవనూ ఉచితంగా తీసుకోవద్దు. ఉదారంగా ప్రతిఫలమివ్వు. ఇది మన నియమం గావాలి.

నీ దగ్గరకు ఏ ప్రాణివచ్చినా తోలెయ్యవద్దు, ఆదరించు. ఋణానుబంధంపై నమ్మకముంచి గుర్తుంచుకో. ఆకలిగొన్న వారికి అన్నం, గుడ్డలు లేనివారికి గుడ్డలు యివ్వు. భగవంతుడు సంతోషిస్తాడు. నిన్నెవరైనాసరే ఏమైనా


శ్రీ పిళ్లై సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అడిగితే సాధ్యమైనంతవరకు యివ్వు, లేక యిప్పించు. "లేదు" అనవద్దు. ఇచ్చేందుకు ఏమీలేకపోతే మర్యాదగా చెప్పు. చులకన చేయడం, కోపగించుకోవడం తగదు. నీ దగ్గరున్నా యివ్వాలనిపించకపోతే లేదని అబద్దం చెప్పవద్దు. ఇవ్వలేనని మర్యాదగా చెప్పు. ఇవ్వలేకపోతే దానికి కారణం చెప్పు. అయిష్టమే కారణమైతే అదే చెప్పు.

- శ్రీ సాయి లీలామృతం నుండి



సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు